ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
పోమవారం 11 నవంబరు 2024 www.prajaasworamdaily.com 4 pm

# ఆరాంఘర్ చౌరస్తాలో భారీ అగ్నిప్రమాదం



## స్క్రాప్ గోదాంలో మంటలు

హైదరాబాద్: ఆరాంఘర్ చౌరస్తాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో బస్సుల స్క్రాప్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కి రయ్యారు. మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

# రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

హైదరాబాద్ : రేపు ఢిల్లీకి తెలంగాణ ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి వెళ్తనున్నారు. ఏఐసీసీ ముఖ్యనేతలతో రేవంత్ భేటీకానున్నారు. కేటీఆర్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో సీఎం టూర్ ప్రాధాన్యత సంతరించుకుంది.

### మైనార్టీ 4 శాతం రిజర్వేషన్లు రద్దుకు

# మోదీ యత్నం

**దేశంలో మోదీ, గాంధీ.. రెండే వర్గాలు**

**సీఎం రేవంత్**



హైదరాబాద్: మైనారిటీ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు శ్రమి స్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైద రాబాద్‌లోని రవీంద్ర భారతిలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెజారిటీ, మైనారిటీ ఇద్దరూ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటి వారన్నారు. స్వాతంత్ర్యం రాగానే మౌలానా అబుల్ కలామ్‌ను నెహ్రూ విద్యాశాఖ మంత్రిని చేశారని గుర్తు చేశారు.. విద్యా వ్యవస్థలో మౌలానా అబుల్ కలామ్ అనేక విధానాలు తెచ్చారన్నారు.

**తండ్రీకొడుకులు ఈ ప్రాంతంలోనే పాదయాత్ర ..**

దేశంలో 2 వర్గాలే ఉన్నాయి ఒకటి మోదీ వర్గం.. మరొకటి గాంధీ వర్గం. హిందూ ముస్లిం భాయి భాయి అన్నదే కాంగ్రెస్ విధానం. చార్మినార్ వద్ద గతంలో రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారు. అదే చార్మినార్ వద్ద రాహుల్ గాంధీ కూడా సద్భావన యాత్ర చేశారు. నాలుగు ఎమ్మెల్సీల్లో ఒకటి మైనారిటీలకు ఇచ్చాం. ఈ ప్రభుత్వంలో అనేక పదవులు అప్పగించాం. మైనారిటీలకు మా పార్టీ 4 శాతం రిజర్వేషన్లు కల్పించింది. వాళ్ల రిజర్వే షన్లను రద్దు చేసేందుకు మోదీ యత్ని స్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఓడించాలి'' అని రేవంత్ అన్నారు.

### ఈ-కార్ రేస్ విచారణకు

# గవర్నర్ అనుమతి కోరాం

**కేసుల నుంచి తప్పించుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ టూర్**

**మంత్రి పొన్నం విమర్శ**

**కేంద్ర సహాయం కోసం కలిసి ఢిల్లీ వెళ్దామంటే.. ప్రతిపక్షాలు ఎప్పుడూ రాలేదు**



హైదరాబాద్: తనపై వస్తున్న ఆరోపణలు, కేసుల నుంచి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ గౌరవ అధ్యక్షుడు కేటీఆర్ దిల్లీ టూర్‌కి వెళ్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బాధ్యత గల ప్రజాప్రతినిధిగా పోలీసుల విచారణకు కేటీఆర్ సహకరించాలన్నారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో మంత్రి మాట్లాడారు. కేంద్ర సహాయం కోసం కలిసి ఢిల్లీ వెళ్దామంటే.. ప్రతిపక్షాలు ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పుడు మాత్రం కేటీఆర్ ఢిల్లీకి పరుగెడుతున్నారన్నారు. దిల్లీకి వెళ్లి 'అమృత్' పథకంపై ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ చెబుతున్నారన్నారు. ఈ-కార్ రేస్‌కు సంబం ధించిన విచారణకు గవర్నర్ అనుమతి కోరా మన్నారు. మేం ఎవర్నీ జైల్లో పెడతాం అనడం లేదన్నారు. తన రక్షణ కోసం కేంద్రం వద్ద మోకరి ల్లేందుకు కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారన్నారు. అలా ప్రజల దృష్టిని మరలిస్తున్నారన్నారు.


అమృత్ పథకంలో అవినీతి జరిగితే కేంద్రానికి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. కానీ, మీ మీద జరిగే విచారణను తప్పించుకునేందుకే దిల్లీ వెళ్తున్నట్లు తెలుస్తోంది. విచారణకు సహక రించండి.. మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని డిమాండ్ చేశారు. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతాం. ప్రభుత్వ విజ యాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తాం. రవాణాశాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటాం. త్వరలోనే రవాణా శాఖ లోగోను విడుదల చేస్తాం'' అని పొన్నం వెల్లడించారు.

# పులుల కలకలం

**జంట సంచరిస్తున్నట్లు సమాచారం**

**కాసిపేట అటవీ ప్రాంతం ప్రజల భయాందోళన**

బెల్లంపల్లి : బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట అటవీ ప్రాంతాల్లో జంట పులుల సంచారం ప్రజలను భయాం దోళనలకు గురిచేస్తుంది. కాసిపేట అటవీ ప్రాంతంలో ఆవుల మందపై పెద్ద పులి దాడి చేసి ఆవులను చంపేయగా, ముత్యంపల్లి అటవీ ప్రాంతంలో చిరు తపులి దాడి చేసి మేకలను చంపేసింది. గురువాపూర్ అటవీ ప్రాంతంలో పెద్దపులి గాండ్రింపులు వినిపిం చాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పెద్ద ధర్మారం, గురువాపూర్ ప్రాంతాల్లో గత వారం రోజులుగా పెద్దపులి సంచారం తీవ్రమైంది. కాసిపేట మండలానికి సమీపంలోని అటవీ ప్రాంతాలు ఉండడంతో వీటిని సేఫ్ జోన్ గా చేసుకొని వన్య మృగాలు సంతరిస్తు న్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. అటవీ గ్రామ ప్రజలు అడవుల్లోకి వెళ్ళొద్దని, పత్తి రైతులు శబ్దాలు చేసుకుంటూ పనులు చేసుకోవాలని, వన్య మృగాల ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని గ్రామాలలో అటవీ అధికారులు ప్రచారం చేస్తున్నారు. ఏదేమైనా గత వారం రోజులుగా కాసిపేట అటవీ ప్రాంతాల్లో జంట పులుల సంచారం ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తోంది.



### బీజేపీకి

# బీ టీమ్‌గా బీఆర్ఎస్

**మహారాష్ట్రలో బీజేపీ లబ్ధికి బీఆర్ఎస్ యత్నం**

**మంత్రి సీతక్క**



హైదరాబాద్ : మహారాష్ట్రలో బీజేపీకి లబ్ధి చేకూ ర్చేందుకు బీఆర్ఎస్ యత్నిస్తుందని మంత్రి సీతక్క విమర్శించారు. బీజేపీకి బీ టీమ్‌గా బీఆర్ఎస్ పని చేస్తోందని అన్నారు. కేసుల నుంచి తప్పించుకు నేందుకు బీజేపీతో బీఆర్ఎస్ అంటకాగుతోం దన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లను ఉసిగొల్పి బీఆర్ఎస్ ధర్నాలు చేయిస్తోందన్నారు. బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపో లేదని మంత్రి సీతక్క తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే

# లింగయ్యకు నోటీసులు



**ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ ఎదుర్కొనున్న తొలిసారి రాజకీయ నేత**

**హైదరాబాద్** : గత ప్రభుత్వం హయాంలో చోటు చేసుకున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ రోజు జూబ్లీహిల్స్ ఏసీపీ ఎదుట హాజరు కావాలని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటిసారి ఓ రాజకీయ నాయకుడికి నోటీసులు జారీ అయ్యాయి. ఈ కేసులో నిందితుడు తిరుప తన్నతో ఫోన్ కాంటాక్ట్స్ ఉండటంతో జూబ్లీహిల్స్ ఏసీపీ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. చిరుమర్తి లింగయ్య నకిరేకల్ నుంచి2009లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2010లో తెలంగాణ కోసం రాజీనామా చేసినప్పటికీ స్పీకర్ ఆమోదించలేదు. 2011లో మరోసారి రాజీనామా చేశారు. 2018లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన లింగయ్య... ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు.

# నార్కట్ పల్లిలో దొంగల బీభత్సం

**పది ఇళ్లలో చోరీ**

**సీసీ కెమెరాల్లో దృశ్యాల రికార్డు**

నల్లగొండ : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో దొంగలు బీభత్సం సృష్టించారు. పలు ఇండ్లలో దోపిడీలకు పాల్పడ్డారు. నార్కట్‌పల్లిలోని సన్ షైన్ కాలనీలో వరుసగా పది ఇండ్లలో చొరబడిన దుండగులు అందిన కాడికి దోచుకున్నారు. సుమారు రూ.2 లక్షల నగదు, 4 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. చోరీ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఇది అంతర్ రాష్ట్ర ముఠా పనిగా అను మానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఘటనపై సమాచారం ఇచ్చినా పోలీసులు దర్యాప్తు మొదలెట్ట లేదని బాధితుల ఆరోపించారు. వెంటనే నింది తులను పట్టుకొని న్యాయం చేయాలన్నారు. కాగా, వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

### చిత్రపరిశ్రమ ఐదారుగురు

# పెద్దలదే కాదు



**'చిత్రపురి'లో తెలంగాణ వారికే ప్రాధాన్యత: మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్: చిత్రపరిశ్రమ కేవలం ఐదా రుగురు పెద్దలదే కాదని మంత్రి కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. 'చిత్రపురి'లో కొత్తగా కట్టే ఫ్లాట్లలో తెలంగాణ వారికే ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. తెలంగాణ వాళ్లు ఎన్నో గొప్ప సినిమాలు తీశారని, 'మా భూమి' నుంచి 'బలగం' వరకు ఎన్నో గొప్ప చిత్రాలు తీశారన్నారు. రాష్ట్రంలో సినీ పరిశ్రమ బాగా వృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు.